# కర్నూలు | నంద్యాల వార్త

28 జనవరి, 2025 మంగళవారం పేజీలు 4


## చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి



**కర్నూలు హాస్పిటల్, జనవరి 27, ప్రభాతవార్త:** చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్, జాతీయ కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు విజయగౌరి, బాలచంద్రుడు, కుమ్మరి ప్రసాద్ నాగేంద్రయాదవ్, వేంపెంట రాంబాబు, వి వెంకటేశ్వర్లు, గోవిందనాయుడు, శివప్రసాద్ తదితరులు కోరారు. ఈసందర్భంగా సోమవారం బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వై నాగేశ్వర్‌రావు యాదవ్ మాట్లాడుతూ చట్టసభలో్ల బీసీలకు రిజర్వేషన్లు కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి బీసీలు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా రాజకీయ పరంగా ఎదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల్లో టిడిపి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలో బిసి భవన్‌లు నిర్మిస్తామని, బీసీలకు నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం కల్పిస్తామని హామి ఇచ్చారన్నారు. బీసీల డిమాండ్లు కూటమి ప్రభుత్వానికి ఇంతకుముందే సమర్పించడం జరిగిందని దానిని శాసన సభలో తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపాలని, బీసీల కులగననా వెంటనే చేపట్టి పార్లమెంటుకు పంపాలని విన్నవించారు.

## పరిష్కార పురోగతిని ఆర్జీదారుడికి తెలియజేయాలి

**– నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రతిసోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమస్యల పరిష్కార దశను ఎప్పటికప్పుడు ఆర్జీదారుడికి తెలియజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యరకమానికి వచ్చిన ఆర్జీలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని ఆర్జీలు వెంకటరమణ కాలనీ రోడ్డు 4లో పశువులను పెంచుకుంటూ వ్యర్థాలను తన స్థలంలో వేస్తున్నారని స్థానికుడు లక్ష్మీపతి యాదవ్ ఫిర్యాదు చేశారు. వాసవి నగర్ నందు మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికురాలు నజియాబేగం విన్నవించారు. సుస్మితానగర్ నందు పైపులైన్‌ను తన ఇంటివరకు పొడిగించాలని స్థానికులు బి హరిచంద్ర కోరారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యాధికారి డా.కె విశే ్వశ్వర్‌రెడ్డి, ఎస్‌ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదిప్‌కుమార్, ఆర్‌ఓ జునైద్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా.. పరిష్కరించండి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జనవరి 27, ప్రభాతవార్త :** ప్రజలు సంతృప్తి పొందేలా ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్‌ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్‌ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎట్ టు వ్యూ ఆప్షన్ కింద మండల సర్వేయర్, హాలహర్వి వద్ద 58 రోజులుగా దరఖాస్తును ఇంత వరకు ఓపెన్ చేసి చూడలేదని సంబంధిత సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని సర్వే ఎడి ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కు సంబంధించిన దరఖాస్తు ఏడు రోజులుగా పెండింగ్ లో ఉందని, కార్మిక శాఖ లాగిన్ లో గత 15 రోజులుగా ఒక దరఖాస్తు ఇంతవరకు ఓపెన్ చేసి చూడలేదని, వచ్చే ఒకటి, రెండు అర్జీలు కూడా ఓపెన్ చేసి చూడకపోతే ఎలా కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఓర్వకల్లు తహశీల్దార్ లాగిన్ లో 49 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని, డిసిసి బ్యాంకు సిఈఓ లాగిన్ లో 8 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ ఉందని త్వరితగతిన పరిష్కరించాలని, జెడ్‌ఎం ఎపిఐఐసి లాగిన్ లో 7 రోజులుగా ఒక దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని, గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇంఛార్జి డిఆర్‌ఓ బికె.వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ జిల్లాల్లో రికార్డు సృష్టించిన.. యువగళం

**కర్నూలు హాస్పిటల్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తియిందని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. 2023 జనవరి 27న కుప ్పం నుండి ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లాల్లో రికార్డు సృష్టించిందన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు బ్రిటిష్‌కాలం నాటి జీవో నం.1 జగన్ ప్రభుత్వం తీసుకువచ్చి అనేక పాదయాత్రకు అనేక అటంకాలు సృష్టించి లోకేష్‌పై 3 ప్రత్యేక కేసులు బనాయించారని తెలిపారు. అయినా లోకేష్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని చేతబూని న్యాయస్థానం ద్వారా జీఓను రద్దు పర్చి తన పాదయాత్రను కొనసాగించారన్నారు. రాయలసీమలో 124 రోజులు 44 నియోజకవర్గాలు 1587 కిలోమీటర్ల రాయలసీమలో పాదయాత్ర కొనసాగించారన్నారు. కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతం నుండి వలస కూలీలు వెళ్తున్న సమయంలో తాము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా వలసలను నివారించి వారికి కల్పిస్తామని వారికి హామి ఇవ్వడం జరిగిందని ఆదిశగా ప్రస్తుతం అడుగులు వేస్తుందన్నారు. లోకేష్ తనదైన బాణితో రాష్ట్ర రాజకీయాలనే మార్చివేసి తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాటుదేలారని పేర్కొన్నారు.



## ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వాహనదారుల.. రాస్తారోకో..!



**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల ఆర్టీవో కార్యాలయం వద్ద సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నంద్యాల జిల్లా ఆర్టీవో కార్యాలయం వద్ద సోమవారం ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వాహనాలు బారులు తీరాయి. అయితే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలు దాటినా కూడా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో డ్రైవర్లు వాహన యజమానులు రాస్తారోకో చేపట్టారు. దీనితో రోడ్డు మీద వందలాది వాహనాలు బారులు తీరాయి. మార్చి వరకు స్లాట్ బుక్ చేసుకున్నామని ఎఫ్సీ చేయకుండా ఇబ్బందులు పడుతున్నామని వాహన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎయిట్ ఇయర్స్ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఆదాయం పోతుందని కొందరి అధికారులు ఎఫ్ సి చేయకపోవడంతో కడుపు మండిన వాహనదారులు వాహనాలతో రాస్తారోకో నిర్వహించారు. మీరు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వరు వారు రోడ్డుమీద తిరగనివ్వరని డ్రైవర్లు వాపోతున్నారు.



## శ్రీకృష్ణ దేవరాయల జయంతిని అధికారంగా నిర్వహించాలి

**– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** విజయనగర సామ్రాజ్యధినేత పరిపాలన దక్షుడు శ్రీకృష్ణదేవ రాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శ్రీకృష్ణదేవ రాయల 555వ జయంతిని పురస్కరించుకొని గౌరీగోపాల్ హాసి ్పటల్ కూడలిలో వున్న విగ్రహానికి ఆయన పూల మలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. రాయల్ అఫిషి యల్స్ అధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల పరిపాలన కాలం స్వర్ణయుగమని ఆయన పాలనను నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రజలకు సాగు, తాగునీటి కోసం ఎన్నో చెరువులను తవ్వించిన ఘనత ఆయనకే ఉందన్నారు. అవి నేటికి వాడుకలో ఉంటు ఇప్పటికి ప్రజల అవసరాలు తీర్చడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు కళలకు, కళాకారులకు, కవులకు, తగిన ప్రాధాన్యత ఇస్తు ప్రజల అదరాబిమానాలు చూరగొన్న వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు మాత్రమే అన్నారు. అటువంటి వ్యక్తి గురించి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డా.వై సత్యనారాయణ, ఆర్జా రామకృష్ణ, కోనేటి చంద్రబాబు, చింతపల్లి రామకృష్ణ, కోనేటి వెంకటేశ్వరు ్ల మాజీ డిఎస్పీలు రామనాథ్,వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి..!

**– సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని,, జనవరి 27, ప్రభాతవార్త :** పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీలను గడువులోగ నాణ్యతగా పరిష్కారించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్‌ఎల్‌ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష ్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్లు శ్రీనివాసరాజు,వేణు సూర్య, డిఎల్‌పిఓ నూర్జహాన్,డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సత్యవతి,ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ,డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి,ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,ఆర్టీసి డిఎం మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామి

**- సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం : నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి**

**నంద్యాల, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి నిర్వాహకం వల్ల ఆంధ్రప్రదేశ్ అంధకారంలోకి వెళ్లిందని, రాష్ట్ర పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం చంద్రబాబు మంత్రి నారా లోకేష్‌లు రేయింబవళ్లు కష్ట పడుతున్నారని ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. నాడు తెలుగు ప్రజలకు మొదటిసారి ఐటిని పరిచయంచేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన సిఎం చంద్రబాబు నేడు మరో ఇన్నోవేషన్కు శ్రీకారం చుట్టి ఏఐ రంగాన్ని ప్రొత్సహించేందుకు ప్రపంచ దిగ్గజాలతో బేటి అయ్యారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మనదేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారన్నారని 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా ఎముకలను కొరికే చలిని సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడివీధుల్లో సిఎం చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫాలితాలు నిస్తున్నాయన్నారు. వెళ్లిన ప్రతిచోట రెడ్‌కార్పెట్‌వేసి చంద్రబాబు, లోకేష్‌లకు పారిశ్రామిక వేత్తలు స్వాగతం పలికారన్నారు. చంద్రబాబు విజన్‌కు మెచ్చి అమలుచేసు ్తన్న పాలసీలకు అకర్షితులై అనేక దేశ విదేశాల కంపెనీలు దిగ్గజ పారిశ్రామిక వేత్తలు నేడు మనరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టెందుకు క్యూకడుతున్నారన్నారు. ఐదేళ్ళల్లో వైసీపీ అధినేత జగన్ తీసుకురాలేనన్న పెట్టుబడులు ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే ఉమ్మడి ప్రభుత్వం సాధించిందన్నారు. చంద్రబాబు పాలనలో పెట్టుబడులు పెట్టెందుకు పరిశ్రమలుస్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామిగా మారిందన్నారు. కమిషన్ల కోసం కక్కుతిపడి చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు స్టార్టప్ కంపెనీలను లక్షల కోట్ల పెట్టుబడులను జగన్‌రెడ్డి తరిమేశారని జే ట్యాక్స్ పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికివదిలేశాడని కేసుల నుంచి విముక్తి పొందేందుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టెందుకు విశాఖ ఉక్కును అమ్మేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించారని కానీ గాడితప్పిన అన్నిరంగాలను చంద్రబాబు తిరిగి గాడిలో పెడుతున్నారని బైరెడ్డి శబరి వివరించారు. 2014లో విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో మూడు సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి దావోస్ దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్నిరంగాల్లో కలిపి రూ.11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా సిఎం చంద్రబాబు తీర్చిదిద్దారని ఎంపీ పేర్కొన్నారు.



## యువత ఆన్‌లైన్ మోసాలకు పాల్పడకండి - డిఎస్పీ రామాంజి నాయక్

**: సూసైడ్ లెటర్ వ్రాసి ఇంటి నుంచి వెళ్లిపోయిన నిరంజన్‌ను తల్లిదండ్రులకు అప్పగింత**

**: అర్బన్ సిఐ రామును అభినందించిన జిల్లా ఎస్పీ, డిఎస్పీ రామాంజి నాయక్**



**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** ఈనెల 24వతేదిన ఆత్మకూరు పట్టణానికి చెందిన నిరంజన్ వలి అనే యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయిన సుమారు రూ.13లక్షల వరకు అప్పులు చేసి సూసైడ్ లెటర్ వ్రాసి ఇంటి నుంచి వెళ్లిపోయిన నిరంజన్‌వలిని ఎట్టకేలకు ఆత్మకూరు పోలీసులు ప్రాణాలతో కాపాడడం జరిగిందని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పేర్కొన్నారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిరంజన్‌వలిని తండ్రి సయ్యద్‌మహెబుబ్ బాషాకు అప్పగించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ మోసాలకు అలవాటు పడి అప్పులతో తమ జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని అన్నారు. సూసైడ్ నోట్ వ్రాసిన నిరంజన్ వలి ప్రాణాలు కాపాడేందుకు ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆద్వర్యంలో 5 బృందాలుగా ఏర్పడి డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టి నంద్యాల, కర్నూలు, శ్రీశైలం పలు ప్రాంతాలలో పోలీసులు నిరంజన్‌వలి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈనెల 26వతేదిన విజయవాడ పరిసరాలలో ఆపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించిన అక్కడి పోలీసులు అధికారుల సహాయంతో నిరంజన్‌వలిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న డిఎస్పీ రామాంజి నాయక్ అర్బన్‌సిఐకి ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే సిబ్బందితో కలసి నిరంజన్‌వలిని ప్రాణాలతో ఆత్మకూరుకు తీసుకోని వచ్చారు. మీడియా సమక్షంలో నిరంజన్‌వలిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.



**ఆత్మకూరు అర్బన్ సిఐ రామును అభినందించిన జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, డిఎస్పీ రామాంజి నాయక్..**

నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఈనెల ఆత్మకూరు పట్టణంలో నిరంజన్‌వలి అనే యువకుడు సూసైడ్ లెటర్ వ్రాసి ఇంటి నుంచి వెళ్లిపోయిన విషయాన్ని తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మూడు రోజుల పాటు నిరంజన్‌వలి కోసం ఆత్మకూరు అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో ప్రాణాలతో నిరంజన్‌వలిని కాపాడడంతో జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్‌లు మీడియా సమక్షంలో అభినందించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, అర్బన్ సిఐ ప్రవీన్‌కుమార్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు ఎపి స్వర్గదదామం - ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి

**: దావోష్ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం**

**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోష్ పర్యటన విజయ వంతంగా కొనసాగించి ఆంధ్రద్రేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు స్వర్గదదామంగా నిలచిందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలచిందన్నారు. గత వైసిపి పాలనలో జగన్‌రెడ్డి నిర్వహకానికి అంధకారం లోకి వెళ్లిన రాష్ట్రాని పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకరావడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ మంత్రి వర్యులు నారా లోకేష్‌కు సాధ్యమవుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని రంగాలో అభివృద్ధి చేసి ప్రపంచదేశాలకు చాటి చేప్పే విదంగా అభివృద్ధి కొనసాగించి పారిశ్రామికవేత్త, ఎగు ్జక్యూటివ్ మెంబరులతో చర్చింది అధిక పెట్టుబడిలతో 2047లో చంద్రబాబ విజన్ విజయాని రాష్ట్రం సూచిస్తుందని తెలిపారు.



## రైతుల కష్టం.. జింకల పాలు

**- వందల ఎకరాల్లో పంటలు నాశనం**

**- గుంపులు గుంపులుగా పొలాలపై దాడి**

**- పట్టించుకోని అటవీశాఖాధికారులు**



**జూపాడుబంగ్లా, జనవరి 27, ప్రభాతవార్త** జింకలు ముచ్చటగొలుపుతాయి. చెంగుచెంగున అవి ఎగురుతుంటే పిల్లలకైనా పెద్దలకైనా ఆనందమే. అయితే జూపాడుబంగ్లా మండలంలోని కొన్ని గ్రామాల రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒకేసారి వందల జింకలు పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఒకసారి ఒక మంద పొలాల మీదికి వచ్చిందటే పంట ధ్వంసమైపోయినట్టే. రబీలో సాగు చేసిన పంటలపై జింకలు దాడులు చేసి నాశనం చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పారుమంచాల, తూడిచెర్ల గ్రామాల శివారు పొల్లాల్లో రైతులు సాగు చేసిన శనగపంటపై క ృష్ణ జింకలు దాడి చేస్తున్నాయి. ప్రతి యేటా వందల ఎకరాల పంటలు పాడైతున్నాయి. వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన పంటలు తమ కళ్లెదుటే నాశమవుతుంటే ఏమి చేయాల్లో అర్థంకాక లబోదిబోమంటున్నారు. పెట్టుబడి సైతం రావడం లేదంటున్నారు. ఒకపుడు పదుల సంఖ్యలో ఉన్న క ృష్ణ జింకలు..ఇపుడు వేలాదిగా పెరిగిపోయాయి. గ్రామాల శివార్లలో గొర్రెల మందలను తలపించేలా తిరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పంటలు వేసినప్పటి నుంచి కోత కోసే వరకు పొలాల వద్ద రేయింబవళ్లు కాపలా ఉండాల్సివస్తోందని రైతులు వాపోతున్నారు. జింకల కోసం వందల ఎకరాల్లో రోళ్లపాడు అభార్యణం ఏర్పాటు చేసినా, అటవీశాఖాధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి జింకల వల్ల నాశనమైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

# యువగళం పాదయాత్ర రేండేళ్లు పూర్తి

### సంబరాలలో తెలుగు తమ్ములు

### శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం



**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకుపట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో తెలుగు తమ్ములు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రేడియం నూర్, నాగుర్‌ఖాన్, తెలుగు యువత నాయకులు కలసి పెద్ద ఎత్తున్న కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిసహకారంతో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు ఉమాదేవి, సరళమ్మ, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ

## పోరాటయోదుడుకి పద్మశ్రీ ఆవార్డు

**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్న పిల్లల గుండె జబ్బుల కోసం పెద్దఎత్తున్న పోరాటం చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకానికి అమలు చేసిన చరిత్ర పోరాట యోదుడు మంద కృష్ణమాదిగకు పద్మాశ్రీ ఆవార్డు రావడం హర్షించదగ విషయమనిఎమార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ రాజు, నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బుజ్జిలు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ స్పూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి సామాజిక వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మందకృష్ణమాదిగకు పద్మాశ్రీ ఆవార్డు రావడం గౌరవించదగ విషయమన్నారు. వృద్దులు, వితంతులు, వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు పెద్దఎత్తున్న పోరాటం చేసి వారి అభ్యాన్నతి కోసం పాటుపడిన నేతగా గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు పునరుద్దరణ కోసం కేంద్రంతో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియడారు. దేశ వ్యాప్తంగా మాదిగల హక్కుల కోసం ఎస్సీ రిజర్వేషన్ సాధన కోసం జీవితాని అంఖితం చేసి నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పద్మాశ్రీ ఆవార్డు ఇవ్వడం పట్ల శ్రీశైలం నియోజకవర్గంలోని ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున మంద కృష్ణమాదిగకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు వనమాల పుల్లయ్య, నాగయ్య, బాలరాజు, వెంకటరమణ, ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్షా సమావేశం



**కౌతాళం, జనవరి27, ప్రభాతవార్త;** జిల్లా ప్రజా పరిషత్ కర్నూలు వారు మరియు జీఎస్‌డబ్ల్యూఎస్ డిస్టిక్ ఇన్‌చార్జి ఆఫీసర్ వారు సోమవారం జూమ్ కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో ఎంపీడీఓ సుబ్బరాజు, విస్తరణాధికారి యోగేశ్వర్‌రెడ్డి, పరిపాలనాధికారి సత్యన్న, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. ఇందులో వెల్ఫేర్ అసిస్టెంట్లతో జీఎస్‌డబ్ల్యూఎస్ కార్యక్రమాలు, స్కూల్ ఇన్‌స్పెక్షన్స్, టాయిలెట్ ఇన్ స్పెక్షన్స్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం కింద జనవరి 2025 మాసము పంపిణీ కార్యక్రమం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా అర్హులైన పేదలకు అందేలా ప్రతి అధికారి కృషి చేయాలని ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ రమేష్, హుసేని, భారతి, ఉమేష్, మణి, స్వామి, నరసింహాయాదవ్, ధనేశ్వర్‌రెడ్డి, మధుసింగ్, శబరిష రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేశ్ పాదయాత్రతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం - సర్పంచ్ మోహన్‌రాజ్

**ఆలూరు రూరల్, జనవరి27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని మొగలవెల్లి గ్రామ సర్పంచ్ మోహన్‌రాజ్, ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్‌లు అన్నారు. సోమవారం ఆలూరు మండలంలోని మొలగవెల్లి గ్రామంలో టీడీపీ నాయకులతో కలిసి వారు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేశ్ పాదయాత్ర చేపట్టి రెండేళ్లు అయిన సందర్భంగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ ఉసేని, నెట్టేకల్, సూరి, పరుశురామ్, తిక్కన్న, గోవిందరాజులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**ఆలూరు రూరల్, జనవరి27, ప్రభాతవార్త:** చీకటి నుండి వెలుగులోకి రావాలని థామస్ అల్వా ఎడిసన్ బల్బు కనుగొన్న సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆలూరు యూనియన్ తరుపున ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఎలక్ట్రీషియన్ ప్రెసిడెంట్ ఖాసీం మాట్లాడుతూ చీకటి నుండి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలని అలాంటి వృత్తిలో ఉన్నందుకు చాలా సంతోషపడాలని అప్పట్లోనే ఎటువంటి సాకేంతిక లేని సయమంలోనే చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన కృషితోనే నేడు అందరు రాత్రి సమయాల్లో కూడా పనులు నిర్విరామంగా చేసుకోగలుగుతున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ మాబాషా, పంచాయతీ కార్మికుడు మల్లి, అగ్రహారం మల్లి, వలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా యేసేబు నియామకం

### – మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన యేసేబు



**ఆదోనిలీగల్, జనవరి27, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా యేసేబును పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యేసేబును నియమించారు. ఈ మేరకు సోమవారం ఆదోనిలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి యేసేబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసేబు సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషించిన నేతగా, ఎన్నో సేవలతో ప్రశంసలు పొందిన వ్యక్తిగా పేరుగాంచాడన్నారు. యేసేబు నియామకంతో పార్టీలో ఎస్సీ కులాల ప్రజల కోసం మరింత సేవలు అందించడం, వారి హక్కుల పోరాటంలో బలంగా పోరాడుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ అవకాశం ఇచ్చిన వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిబిఆర్ కర్నూలు రమేష్ హాస్పిటల్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు బళ్లారి చౌరస్తా నందు గల సిబిఆర్ కర్నూలు రమేష్ హాస్పిటల్ నందు డా.సిబి రమేష్ బాబు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని డా.బిఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా రాజ్యాంగం రచించారని భారత రాజ్యాంగాన్ని నిర్మించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని భారతీయులకు స్వేచ్ఛా ఫలాలు అందించిన దేశ నాయకులను స్మరించుకోవాలని వారి ఆశయాలకు అనుగుణంగా శాంతి, అహింసాలకు కట్టుబడి సోదరభావంతో మేలగాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన మన రాజ్యాంగం పట్ల ప్రతిఒక్కరు నిబద్ధత ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.శిల్పా, అకౌంటెంట్ ఉషాకాంత్, నాగమణి, ప్రవీణ్, ప్రియదర్శిని, కళ్యాణ్, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1లక్ష70వేలకు టెంకాయల వేలంపాట

**ఆస్పరి, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ దస్తగిరయ్య స్వామి 269వ ఉరుసు సందర్భంగా టెంకాయల వేలంపాటను దర్గా కమిటీ సభ్యులు నర్సి రెడ్డి, కృష్ణమూర్తి, వెంకటరామయ్య, దర్గా వంశీకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిబ్రవరి నెల 14,15,16వ తేదీల్లో దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ టెంకాయల వేలంపాటలో ఐదుమంది పాటదారులు పాల్గొనగా పోటాపోటీగా కొనసాగింది. ఈ వేలంపాటను ములుగుందం గ్రామానికి చెందిన పంచర్ దస్తగిరి రూ.1లక్ష70వేలకు పాటపాడి దక్కించుకున్నారు. గత ఏడాది రూ.2లక్షలకు పోగా ఈ ఏడాది రూ.1లక్ష70వేలకు పాటపాడగా దర్గాకు రూ.30వేలు నష్టం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి మునిమనవళ్లు మున్‌తాన్ పీరాసాహెబ్, శంషుద్దీన్ సాహెబ్, అహ్మద్ హుసేన్‌సాహెబ్, దాదాపీరా సాహెబ్, ఫహీద్ రహింతుల్లా సాహెబ్, సత్తార్‌సాహెబ్, మాసుం పీరాసాహెబ్, గ్రామపెద్దలు మల్లికార్జునరెడ్డి, మనోహర్‌రెడ్డి, కొండయ్య, చిన్నాయప్ప, సొసైటీ సిఈఓ బొజ్జ నరసింహులు, డిష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జీవసేంద్రియ ఎరువుల ద్వారా నాణ్యమైన దిగుబడి



**అవుకు, జనవరి27, ప్రభాతవార్త:** సేంద్రియ జీవ ఎరువుల వాడకం వలన నాణ్యమైన దిగుబడి సాధించవచ్చునని నవభారత్ ఫర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సింగనపల్లె గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటసాగులో రసాయన ఎరువులు అధికంగా వాడడం వలన ఆహార ఉత్పత్తులు సాంద్రత తగ్గిపోయాయని, భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతున్నయన్నారు. జీవ సేంద్రియ ఎరువుల ద్వారా భూమిలో మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కల్లో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని దీని వల్ల రైతులకు అధిక దిగుబడులు వచ్చి లాభాల పంట పండుతుందన్నారు. గత ఇరవై సంవత్సరాల నుండి సేంద్రియ జీవ ఎరువులను నవభారత్ ఫర్టిలైజర్స్ అందిస్తూ ప్రతి గ్రామంలో దీని పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుం గ్రామంలో సిద్దరామేశ్వరస్వామికి తమలపాకుల పూజ



**కొలిమిగుండ్ల, జనవరి27, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో పురాతన శ్రీ సిద్దరామేశ్వరస్వామి ఆలయంలో విశేష తమలపాకుల పూజ నిర్వహించారు. సోమవారం కావడంచేత వేకువజాము నుండే ఆలయంలో సిద్దరామేశ్వరస్వామికి ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ ఆధ్వర్యంలో పవిత్ర జలాల అభిషేకం, విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం తమలపాకుల పూజ నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. తదనంతరం ప్రసాద వితరణ గావించారు.

# నట్టల నివారణతో జీవాల ఉత్పాదకత పెరుగుదల




**వెల్దుర్తి, జనవరి27, ప్రభాతవార్త:** నట్టల నివారణతో జీవాల ఉత్పాదకత పెరుగుదల సాధ్యమవుతుందని కర్నూలు జిల్లా గొర్రెల సహకార సంఘం ఛైర్మెన్ శ్రీనివాసులు, పుల్లగుమ్మి, వెల్దుర్తి పశువైద్యాధికారులు డాక్టర్.స్వాతి, డాక్టర్.శాంతలత అన్నారు. మండలంలోని నర్సాపురం గ్రామంలో సోమవారం ఉచిత పశు ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ చేతుల మీదుగా ఉచిత నట్టల నివారణ మందులను జీవాలకు అందించారు. ఈ శిబిరానికి వచ్చిన కల్లూరు సహాయ సంచాలకులు డి.పి పార్థసారథి, ఈ ఆరోగ్యశిబిరంలో పాల్గొని పెద్దపశువులకు, దూడలకు నట్టల నివారణ మందును, ప్రథమచికిత్సను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గొర్రెల సంఘం అధ్యక్షులు ఎల్లరాజు, పుల్లయ్య, రామాంజనేయులు, లింగన్న, లక్ష్మన్న, రాజశేఖర్, గ్రామపెద్దలు, గొర్రెల కాపరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో మూడు గొర్రె పిల్లలు మృతి

### –సుమారు రూ.2 లక్షల ఆస్తినష్టం



**రుద్రవరం, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో ఆదివారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం అయి మూడు గొర్రెపిల్లలు మృతి చెందాయి. ఈసంఘటనలో సుమారు రూ.2 లక్షల మేర రైతులకు నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మద్దిలేటి, తిమ్మయ్య అనే రైతుల గుడిసె ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గుడిసె దగ్ధం అవ్వగా ఈప్రమాదంలో మూడు గొర్రె పిల్లలు మృతి చెందాయన్నారు. రైతులకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని గ్రామస్థులు తెలిపారు. అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరుగులు పెట్టామని ఈప్రమాదంలో తీవ్రంగా నష్టపోయామని తమను ప్రభుత్వం అదుకోవాలని బాధితులు పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డుపై ఎంఆర్‌పియస్ వేడుకలు..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న సేవా పురస్కర అవార్డులకు సంబందించి ఎంఆర్‌పియస్ వ్యవస్థాపక, జాతీయఅధ్యక్షులు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం అవార్డును ప్రకటించడంపై కోసిగి ఎంఆర్‌పియస్ వేడుకలను జరుపుకుంది..సోమవారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు కోసిగి మండల ఎంఆర్‌పియస్ నాయకులు చింతకుంట సామేల్ ఆధ్వర్యంలోకేక్‌ను కట్ చేసి అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ సభకు ఎంఆర్‌పియస్ అధికార ప్రతినిధి మొండి నరసింహులు, ప్రధానకార్యదర్శి చిదానందలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి మాదిగ ఉప కులాలకే కాకుండా వారికి సేవ చేసి ఎన్నో విభిన్న పథకాలను అమలు చేయించిన నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు.. ముఖ్యంగాఆరోగ్యశ్రీ తీసుకువచ్చి చిన్నపిల్లలకు గుండె జబ్బుల ఆపరేషన్‌లు చేయించిన ఘనత ఆయనదేనన్నారు. అంతేకాక వితంతు, వికలాంగుల అభ్యున్నతికి, వారి శ్రేయస్సుకు పాటుపడి పింఛన్లు అధికం చేసేలా కృషి చేసి వారి జీవితాలను బాగు చేసినమహానీయుడు మందకృష్ణ మాదిగ అన్నారు..అనంతరం కేక్ కట్ చేసి అందరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలోఎంఆర్‌పియస్ ఉపాధ్యక్షులు ప్రకాశ్, ఈరన్న, కార్యదర్శి నరసయ్య, రాజు, శివ, రుద్రముని, దిలీప్, తదితరులు పాల్గొనా న్నరు..

# రాజీనామా చేసి రాజకీయాలు చేయాలి



**ఆదోని, జనవరి 27, ప్రభాతవార్త;** నూర్ అహ్మద్ రాజకీయాలు చేయదలచుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని బిజెపి మైనార్టీ మోర్చ నాయకులు భాష, తాహెర్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ సోషల్ మీడియా మాధ్యమంగా కూటమి నాయకులు ఎమ్మెల్యే పార్థసారథి అభిమానులు ఫేస్‌బుక్‌లో గత ఐదేళ్లలో గూండాలు రాజ్యమేలినారు ఇప్పుడు గూండాలు, రౌడీలు లేరు ప్రజలు బయాందోళనకు గురి కాకుండ స్వేచ్ఛగా కంటి నిండా నిద్రపోతున్నారని పెట్టిన పోస్ట్‌పై ప్రభుత్వ ఉద్యోగి అయిన నూర్ అహ్మద్ స్పందించడం హాస్యాస్పదమని అన్నారు. నూర్ అహ్మద్ రాజకీయాలు చేయలచుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలన్నారు. ఎమ్మెల్యే పార్థసారథిని విమర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టడం తగదని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో రౌడీలు, గూండాలు లేరని తెలిపిన నూర్ అహ్మద్ ఒకసారి అన్ని పోలీస్‌స్టేషన్లకు వెళ్లి వైసిపి హయాంలో రౌడీషీటర్ల లిస్టును తెలుసుకోవాలన్నారు. ఇంకోసారి ఇలాంటి అసత్యపు, అనవసరపు స్టేట్‌మెంట్లు ఇస్తే సహించేది లేదన్నారు. నూర్‌అహ్మద్‌పై చట్టపరమైన చర్యలకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# ఇంచార్జ్ తహశీల్దార్‌ను కలిసిన కూటమి నాయకులు



**హొళగుంద, జనవరి 27, ప్రభాతవార్త:** హొళగుంద మండల ఇంచార్జ తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిజాముద్దీన్‌ను కూటమి నాయకులు అబ్దుల్ సుభాన్, డిఎస్ భాష, సిబిఎన్‌ఆర్మీ మోయిన్, వలిభాష, మంగయ్య, మోయిన్‌లు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ఇందుకు సానుకూలం గాస్పందించిన ఇంచార్జ తహశీల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ మండలంలో ఉన్న భూసమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తామన్నారు. రైతులు, మండల ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని ఎవైన సమస్యలుంటే అధికారులను కలిసి పనులు చేసుకోవాలని హేష్, కిషోర్, ఆంజనేయులు, రామకృష్ణ, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**కర్నూల్ హాస్పిటల్ జనవరి 27 ప్రభాతవార్త :** ఈరోజు సాయంకాలం కలెక్టరేట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ముఖ్య నాయకులు డాక్టర్ నాయకంటి మద్దయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన సేవలను మాదిగ జాతి గౌరవించదగ్గ వ్యక్తి అని కొనియాడారు మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ కోసం పోరాడి అతని ఉనికిని చాటుకుని ఈరోజు పద్మశ్రీకి ఎన్నికైనందుకు వలన ఈ సంతోష సమయాన్ని కేక్ కటింగ్ ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకంటి మద్దయ్య మాదిగ శ్రీరాములు మాదిగ శ్రీరాములు మాదిగ శ్రీరాములు మాదిగ ఆకే పోగు సంపత్ కుమార్ మాదిగ కృష్ణయ్య మాదిగ ప్రకాష్ మాదిగ సుబ్బారావు సుబ్బరాయుడు మాదిగ పాల్గొన్నారు

# విద్యుత్ పని చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలి



**దేవనకొండ, జనవరి 27, ప్రభాతవార్త:** విద్యుత్ పనిచేసే సమయంలో జాగ్రత్తగా మేల్కొని ఉండాలని మండల విద్యుత్ ఏఈ రవీంద్రనాథ్‌బాబు అన్నారు. సోమవారం దేవనకొండలో ప్రైవేటు ఎలక్ట్రిషన్, ప్లంబింగ్, వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు జాతీయ ఎలక్ట్రిషన్ దినోత్సవ కార్యక్రమానికి చింతమాను రంగన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యుత్ అధికారి రవీంద్రనాథ్‌బాబు, సిఐ వంశీనాథ్, గ్రామసర్పంచ్ భర్త మాల బండ్లయ్యలు హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రిషన్ కార్మికులు పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందచేసి ఆ కుటుంబానికి తోడుగా నిలవాలని, ప్రధానమంత్రి చేతివృత్తుల పథకం కింద బ్యాంకు నందు ఎలాంటి షరతులు లేకుండ లబ్దిదారులకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మికులకు విద్యుత్ ఏఈ, సిఐ చేతుల మీదుగా ఐడి కార్డులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు అచ్చుకట్ల చాంద్‌భాషా, వైస్ ప్రెసిడెంట్ వీరేష్, జనరల్ సెక్రటరీ రహిమాన్, మధుసూదన్‌రెడ్డి, ఖాదర్ భాష, ఇనాయతుల్లా, హుసేని, చంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### :- సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు



**ఆలూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు, నాయకులు నారాయణస్వామి, షాకీర్, మైనాలు డిమాండ్ చేశారు. పట్టణంలో సిపిఎం కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామంలో నిజాయితీగా పనిచేస్తున్న కురువ ఈరన్నను అత్యంత దారుణంగా హత్య చేయడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా చిరు ఉద్యోగుల పట్ల వారి ప్రతాపం చూపడం, ఉద్యోగులను తొలగించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో వున్న వైకాపా పార్టీ కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కానీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశాలు, అంగన్‌వాడిలు, మధ్యాహ్న భోజన కార్మికులు ఇలా అనేక చిరు ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించి వారిని తొలగించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఏమాత్రం మార్పు లేదన్నారు. చిరు ఉద్యోగులను తొలగించకుండ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఒక చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్, ఈశ్వర్‌గౌడ్, క్రిష్ణ తదితరులున్నారు.

# నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్‌ను సీజ్ చేయాలి

**కర్నూలు హాస్పిటల్, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌ను సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసినట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, నగర నాయకులు చంటి, శివాజీలు పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, బీసన్నలు మాట్లాడుతూ నగరంలో రోజుకు ఒక ప్రైవేట్ ఆసుపత్రి పుట్టుకొస్తుందని ఇవి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పడుతున్నాయని వాటిని అదుపుచేయడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారని కనీస మౌలిక సౌకర్యాలు, అత్యవసర ద్వారాలు పేషెంట్లను తీసుకెళ్లడానికి ర్యాంపు ఆక్సిజన్ పైపులైన్లు, పార్కింగ్ స్థలాలు లేకుండా అర్హత కలిగిన పూర్తిస్థాయి డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా వైద్యసేవలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడడమే కాకుండా అమాయక ప్రజల నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వ అనుమతి లేని హాస్పిటల్స్‌ను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలన్నారు.

# త్రాగనీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు

**రుద్రవరం, జనవరి 27, ప్రభాతవార్త:** వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ భారత్‌మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడి చర్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు తాగునీటి వ్యవస్థపై గ్రామాల్లో సర్వే నిర్వహించాలన్నారు. అలాగే సమర్థ మురుగునీటి పారుదల యాజమాన్య వ్యవస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో తాగునీటి ఎద్దడిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సర్వే నిర్వహించాలని ఎస్‌బిఎం 2.0 యాప్‌పై పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఈఓపిఆర్డీ సుబ్బరావు, పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొనా న్నరు.

# మహేష్...సెభాష్...

### :-చెప్పులు కుట్టే వారింట డాక్టర్..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త:** చెప్పులు కుట్టుకుంటూ తన కుమారుడిని చదివించి ఉన్నత స్థాయిలో నిలబడిన మహేష్‌ను చూసి అందరూ సెభాష్ అంటూ ధన్యవాదాలుతెలిపారు.. మహేష్ అనే విద్యార్థి పట్టుదలతో చదివి కడప కళాశాలలో డాక్టర్ పట్టను పుచ్చుకున్నారు..కోసిగి గ్రామానికి చెందిన తిమ్మయ్య, విశ్రాంతమ్మలు అనే దళిత వర్గానికి చెందిన వ్యక్తులు చెప్పుల వృత్తిని కొనసాగిస్తు తన కూతురు, కుమారుడిని చదివించారు..గ్రామంలో రోడ్డుపై చెప్పులను కుట్టుకుంటూ జీవనం కొసాగిస్తున్న తిమ్మయ్య తన కుమారుడు మహేష్ బాబును కష్టపడి ఉన్నత చదువులు చదివించారు.. తానుచదువుకోలేక పోయిన తన కుమారుడు చదువుకోవాలని ఎంతో కషష్టపడి తన కుమారుడి పై చదువులకు పంపాడు.. కాగా అక్కడ మహేష్‌బాబుపట్టుదలతో, ప్రణాళిక బద్దంగా చదివి దంత వైద్యుడిగా పట్టాను పుచ్చుకున్నాడు..కర్నూలు జిల్లాకు మారుమూల గ్రామమైన కోసిగిలో ఎక్కువనిరక్షరాస్యత తాండవిస్తున్న తరుణంలో ఈ చెప్పులు కుట్టే తిమ్మయ్య కుమారుడు ఇలా డాక్టర్ కావడం ఎంతో అభినందనీయమని పలువురుఅంటున్నారు..నిత్యశ్రమ, చదువుకోవాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, దీంతో జీవితంలో స్థిరపడవచ్చని డాక్టర్ మహేష్ బాబుతెలిపారు. తన కుమారుడు దంతవైద్య పట్టను తీసుకున్నందుకు కుటుంబ సభ్యులు, కోసిగి ఉపాధ్యాయులు డాక్టర్ మహేష్‌బాబును అభినందించారు..

# డిఈఓను కలిసిన సర్పంచ్ సుధాకర్



**హొళగుంద, జనవరి 27, ప్రభాతవార్త :** కర్నూలు డిఈఓ కార్యాలయం నందు డిఈఓ శ్యాముల్‌పాల్‌ను ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంగళదహాల్ జడ్‌పిహెచ్ స్కూల్‌ను కొనసాగించాలని డిఈఓను కోరారు. అన్ని వసతులు ఉన్న స్కూల్ కాంప్లెక్స్‌ను తీసివేయడం ఏమిటని వసతులు, గదులు, టీచర్లు, ల్యాబ్, ఆటస్థలం, బస్సు, రోడ్డు సౌకర్యాలు ఉన్నాయని డిఈఓకు తెలిపారు. స్పందించిన డిఈఓ స్కూల్‌ను విజిట్ చేసి రిపోర్టు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర రేండేళ్లు పూర్తి

### సంబరాలలో తెలుగు తమ్ముళ్లు

### శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం



**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకుపట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో తెలుగు తమ్ముళ్లు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రేడియం నూర్, నాగుర్‌ఖాన్, తెలుగు యువత నాయకులు కలసి పెద్ద ఎత్తున్న కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిసహకారంతో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యు ్యన్నతి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు ఉమాదేవి, సరళమ్మ, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ

### పోరాటయోదుడుకి పద్మశ్రీ అవార్డు

**ఆత్మకూరు, జనవరి27, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్న పిల్లల గుండె జబ్బుల కోసం పెద్దఎత్తున్న పోరాటం చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకానికి అమలు చేసిన చరిత్ర పోరాట యోదుడు మంద కృష్ణమాదిగకు పద్మాశ్రీ అవార్డు రావడం హర్శించదగ విషయమనిఎమార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ రాజు, నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బుజ్జిలు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ స్పూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి సామాజిక వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మందకృష్ణమాదిగకు పద్మాశ్రీ అవార్డు రావడం గౌరవించదగ విషయమన్నారు. వృద్దులు, వితంతులు, వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు పెద్దఎత్తున్న పోరాటం చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన నేతగా గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు పునరుద్దరణ కోసం కేంద్రంతో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియడారు. దేశ వ్యాప్తంగా మాదిగల హక్కుల కోసం ఎస్సీ రిజర్వేషన్ సాధన కోసం జీవితాని అంకితం చేసి నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పద్మాశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల శ్రీశైలం నియోజకవర్గంలోని ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున మంద కృష్ణమాదిగకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు వనమాల పుల్లయ్య, నాగయ్య, బాలరాజు, వెంకటరమణ, ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్షా సమావేశం



**కౌతాళం, జనవరి27, ప్రభాతవార్త:** జిల్లా ప్రజా పరిషత్ కర్నూలు వారు మరియు జీఎస్‌డబ్ల్యూఎస్ డిస్టిక్ ఇన్‌చార్జి ఆఫీసర్ వారు సోమవారం జూమ్ కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో ఎంపీడీఓ సుబ్బరాజు, విస్తరణాధికారి యోగేశ్వర్‌రెడ్డి, పరిపాలనాధికారి సత్యన్న, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. ఇందులో వెల్ఫేర్ అసిస్టెంట్లుతో జీఎస్‌డబ్ల్యూఎస్ కార్యక్రమాలు, స్కూల్ ఇన్‌స్పెక్షన్స్, టాయిలెట్ ఇన్ స్పెక్షన్స్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీం కింద జనవరి 2025 మాసము పంపిణీ కార్యక్రమం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా అర్హులైన పేదలకు అందేలా ప్రతి అధికారి కృషి చేయాలని ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ రమేష్, హుసేని, భారతి, ఉమేష్, మణి, స్వామి, నరసింహాయాదవ్, ధనేశ్వర్‌రెడ్డి, మధుసింగ్, శబరిష రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేశ్ పాదయాత్రతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం - సర్పంచ్ మోహన్‌రాజ్

**ఆలూరు రూరల్, జనవరి27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ద్వారానే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని మొగలవెల్లి గ్రామ సర్పంచ్ మోహన్‌రాజ్, ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్‌లు అన్నారు. సోమవారం ఆలూరు మండలంలోని మొలగవెల్లి గ్రామంలో టీడీపీ నాయకులతో కలిసి వారు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేశ్ పాదయాత్ర చేపట్టి రెండేళ్లు అయిన సందర్భంగా టీడీపీ అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ ఉసేని, నెట్టేకల్, సూరి, పరుశురామ్, తిక్కన్న, గోవిందరాజులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



**ఆలూరు రూరల్, జనవరి27, ప్రభాతవార్త:** చీకటి నుండి వెలుగులోకి రావాలని థామస్ అల్వా ఎడిసన్ బల్బు కనుగొన్న సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆలూరు యూనియన్ తరుపున ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఎలక్ట్రిషియన్ ప్రెసిడెంట్ ఖాసీం మాట్లాడుతూ చీకటి నుండి వెలుగులోకి తెచ్చిన వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలని అలాంటి వృత్తిలో ఉన్నందుకు చాలా సంతోషపడాలని అప్పట్లోనే ఎటువంటి సాకేంతిక లేని సయమంలోనే చీకటి నుండి వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన కృషితోనే నేడు అందరు రాత్రి సమయాల్లో కూడా పనులు నిర్విరామంగా చేసుకోగలుగుతున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ మాబాషా, పంచాయతీ కార్మికుడు మల్లి, అగ్రహారం మల్లి, వలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా యేసేబు నియామకం

### – మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన యేసేబు



**ఆదోనిలీగల్, జనవరి27, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ ఆదోని ఎస్సీ విభాగం అధ్యక్షులుగా యేసేబును పార్టీ అధిష్టానం నియమించింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యేసేబును నియమించారు. ఈ మేరకు సోమవారం ఆదోనిలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి యేసేబు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసేబు సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషించిన నేతగా, ఎన్నో సేవలతో ప్రశంసలు పొందిన వ్యక్తిగా పేరుగాంచాడన్నారు. యేసేబు నియామకంతో పార్టీలో ఎస్సీ కులాల ప్రజల కోసం మరింత సేవలు అందించడం, వారి హక్కుల పోరాటంలో బలంగా పోరాడుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ అవకాశం ఇచ్చిన వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబిఆర్ కర్నూలు రమేష్ హాస్పిటల్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు బళ్లారి చౌరస్తా నందు గల సిబిఆర్ కర్నూలు రమేష్ హాస్పిటల్ నందు డా.సిబి రమేష్ బాబు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని డా.బిఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా రాజ్యాంగం రచించారని భారత రాజ్యాంగాన్ని నిర్మించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని భారతీయులకు స్వేచ్ఛా ఫలాలు అందించిన దేశ నాయకులను స్మరించుకోవాలని వారి ఆశయాలకు అనుగుణంగా శాంతి, అహింసాలకు కట్టుబడి సోదరభావంతో మెలగాలని ప్రపంచంలోనే అత్యున్నతమైన మన రాజ్యాంగం పట్ల ప్రతిఒక్కరు నిబద్ధత ఉండాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.శిల్పా, అకౌంటెంట్ ఉషాకాంత్, నాగమణి, ప్రవీణ్, ప్రియదర్శిని, కళ్యాణ్, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1లక్ష70వేలకు టెంకాయల వేలంపాట

**ఆస్పరి, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ దస్తగిరయ్య స్వామి 269వ ఉరుసు సందర్భంగా టెంకాయల వేలంపాటను దర్గా కమిటీ సభ్యులు నర్సి రెడ్డి, కృష్ణమూర్తి, వెంకటరామయ్య, దర్గా వంశీకుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఫిబ్రవరి నెల 14,15,16వ తేదీల్లో దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ టెంకాయల వేలంపాటలో ఐదుమంది పాటదారులు పాల్గొనగా పోటాపోటీగా కొనసాగింది. ఈ వేలంపాటను ములుగుందం గ్రామానికి చెందిన పంచర్ దస్తగిరి రూ.1లక్ష70వేలకు పాటపాడి దక్కించుకున్నారు. గత ఏడాది రూ.2లక్షలకు పోగా ఈ ఏడాది రూ.1లక్ష70వేలకు పాటపాడగా దర్గాకు రూ.30వేలు నష్టం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి మునిమనవళ్లు మున్‌తాన్ పీరాసాహెబ్, శంషుద్దీన్ సాహెబ్, అహ్మద్ హుసేన్‌సాహెబ్, దాదాపీరా సాహెబ్, ఫహీద్ రహింతుల్లా సాహెబ్, సత్తార్‌సాహెబ్, మాసుం పీరాసాహెబ్, గ్రామపెద్దలు మల్లికార్జునరెడ్డి, మనోహర్‌రెడ్డి, కొండయ్య, చిన్నాయప్ప, సొసైటీ సిఈఓ బొజ్జ నరసింహులు, డిష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జీవసేంద్రియ ఎరువుల ద్వారా నాణ్యమైన దిగుబడి



**అవుకు, జనవరి27, ప్రభాతవార్త:** సేంద్రియ జీవ ఎరువుల వాడకం వలన నాణ్యమైన దిగుబడి సాధించవచ్చునని నవభారత్ ఫర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సింగనపల్లె గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటసాగులో రసాయన ఎరువులు అధికంగా వాడడం వలన ఆహార ఉత్పత్తులు సాంద్రత తగ్గిపోయాయని, భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతున్నయన్నారు. జీవ సేంద్రియ ఎరువుల ద్వారా భూమిలో మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కల్లో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని దీని వల్ల రైతులకు అధిక దిగుబడులు వచ్చి లాభాల పంట పండుతుందన్నారు. గత ఇరవై సంవత్సరాల నుండి సేంద్రియ జీవ ఎరువులను నవభారత్ ఫర్టిలైజర్స్ అందిస్తూ ప్రతి గ్రామంలో దీని పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుం గ్రామంలో సిద్దరామేశ్వరస్వామికి తమలపాకుల పూజ



**కొలిమిగుండ్ల, జనవరి27, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో పురాతన శ్రీ సిద్దరామేశ్వరస్వామి ఆలయంలో విశేష తమలపాకుల పూజ నిర్వహించారు. సోమవారం కావడంచేత వేకువజాము నుండే ఆలయంలో సిద్దరామేశ్వరస్వామికి ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ ఆధ్వర్యంలో పవిత్ర జలాల అభిషేకం, విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం తమలపాకుల పూజ నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. తదనంతరం ప్రసాద వితరణ గావించారు.

## నట్టల నివారణతో జీవాల ఉత్పాదకత పెరుగుదల




**వెల్దుర్తి, జనవరి27, ప్రభాతవార్త:** నట్టల నివారణతో జీవాల ఉత్పాదకత పెరుగుదల సాధ్యమవుతుందని కర్నూలు జిల్లా గొర్రెల సహాకార సంఘం చైర్మెన్ శ్రీనివాసులు, పుల్లగుమ్మి, వెల్దుర్తి పశువైద్యాధికారులు డాక్టర్.స్వాతి, డాక్టర్.శాంతలత అన్నారు. మండలంలోని నర్సాపురం గ్రామంలో సోమవారం ఉచిత పశు ఆరోగ్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ చేతుల మీదుగా ఉచిత నట్టల నివారణ మందులను జీవాలకు అందించారు. ఈ శిబిరానికి వచ్చిన కల్లూరు సహాయ సంచాలకులు డి.పి పార్థసారథి, ఈ ఆరోగ్యశిబిరంలో పాల్గొని పెద్దపశువులకు, దూడలకు నట్టల నివారణ మందును, ప్రథమచికిత్సను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గొర్రెల సంఘం అధ్యక్షులు ఎల్లరాజు, పుల్లయ్య, రామాంజనేయులు, లింగన్న, లక్ష్మన్న, రాజశేఖర్, గ్రామపెద్దలు, గొర్రెల కాపరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో మూడు గొర్రె పిల్లలు మృతి

### –సుమారు రూ.2 లక్షల ఆస్తినష్టం



**రుద్రవరం, జనవరి 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో ఆదివారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం అయి మూడు గొర్రెపిల్లలు మృతి చెందాయి. ఈసంఘటనలో సుమారు రూ.2 లక్షల మేర రైతులకు నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మద్దిలేటి, తిమ్మయ్య అనే రైతుల గుడిసె ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గుడిసె దగ్ధం అవ్వగా ఈప్రమాదంలో మూడు గొర్రె పిల్లలు మృతి చెందాయన్నారు. రైతులకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని గ్రామస్థులు తెలిపారు. అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పరుగులు పెట్టామని ఈప్రమాదంలో తీవ్రంగా నష్టపోయామని తమను ప్రభుత్వం అదుకోవాలని బాధితులు పేర్కొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డుపై ఎంఆర్‌పియస్ వేడుకలు..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సేవా పురస్కర అవార్డులకు సంబందించి ఎంఆర్‌పియస్ వ్యవస్థాపక, జాతీయఅధ్యక్షులు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం అవార్డును ప్రకటించడంపై కోసిగి ఎంఆర్‌పియస్ వేడుకలను జరుపుకుంది..సోమవారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు కోసిగి మండల ఎంఆర్‌పియస్ నాయకులు చింతకుంట సామేల్ ఆధ్వర్యంలోకేక్‌ను కట్ చేసి అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ సభకు ఎంఆర్‌పియస్ అధికార ప్రతినిధి మొండి నరసింహులు, ప్రధానకార్యదర్శి చిదానందలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి మాదిగ ఉప కులాలకే కాకుండా వారికి సేవ చేసి ఎన్నో విభిన్న పథకాలను అమలు చేయించిన నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు.. ముఖ్యంగాఆరోగ్యశ్రీ తీసుకువచ్చి చిన్నపిల్లలకు గుండె జబ్బుల ఆపరేషన్‌లు చేయించిన ఘనత ఆయనదేనన్నారు.అంతేకాక వితంతు, వికలాంగుల అభ్యున్నతికి, వారి శ్రేయస్సుకు పాటుపడి పింఛన్లు అధికం చేసేలా కృషి చేసి వారి జీవితాలను బాగు చేసినమహానీయుడు మందకృష్ణ మాదిగ అన్నారు..అనంతరం కేక్ కట్ చేసి అందరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలోఎంఆర్‌పియస్ ఉపాధ్యక్షులు ప్రకాశ్, ఈరన్న, కార్యదర్శి నరసయ్య, రాజు, శివ, రుద్రముని, దిలీప్, తదితరులు పాల్గొనా న్నరు..

## రాజీనామా చేసి రాజకీయాలు చేయాలి



**ఆదోని, జనవరి 27, ప్రభాతవార్త;** నూర్ అహ్మద్ రాజకీయాలు చేయదలచుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని బిజెపి మైనార్టీ మోర్చ నాయకులు భాష, తాహెర్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ సోషల్ మీడియా మాధ్యమంగా కూటమి నాయకులు ఎమ్మెల్యే పార్థసారథి అభిమానులు ఫేస్‌బుక్‌లో గత ఐదేళ్లలో గూండాలు రాజ్యమేలినారు ఇప్పుడు గూండాలు, రౌడీలు లేరు ప్రజలు బయాందోళనకు గురి కాకుండ స్వేచ్ఛగా కంటి నిండా నిద్రపోతున్నారని పెట్టిన పోస్ట్‌పై ప్రభుత్వ ఉద్యోగి అయిన నూర్ అహ్మద్ స్పందించడం హాస్యాస్పదమని అన్నారు. నూర్ అహ్మద్ రాజకీయాలు చేయలచుకుంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలన్నారు. ఎమ్మెల్యే పార్థసారథిని విమర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టడం తగదని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో రౌడీలు, గూండాలు లేరని తెలిపిన నూర్ అహ్మద్ ఒకసారి అన్ని పోలీస్‌స్టేషన్లకు వెళ్లి వైసిపి హయాంలో రౌడీషీటర్ల లిస్టును తెలుసుకోవాలన్నారు. ఇంకోసారి ఇలాంటి అసత్యపు, అనవసరపు స్టేట్‌మెంట్లు ఇస్తే సహించేది లేదన్నారు. నూర్‌అహ్మద్‌పై చట్టపరమైన చర్యలకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఇంచార్జ్ తహశీల్దార్‌ను కలిసిన కూటమి నాయకులు



**హొళగుంద, జనవరి 27, ప్రభాతవార్త:** హొళగుంద మండల ఇంచార్జ తహశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిజాముద్దీన్‌ను కూటమి నాయకులు అబ్దుల్ సుభాన్, డిఎస్ భాష, సిబిఎన్‌ఆర్మీ మోయిన్, వలిభాష, మంగయ్య, మోయిన్‌లు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ఇందుకు సానుకూలం గాస్పందించిన ఇంచార్జ తహశీల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ మండలంలో ఉన్న భూసమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తామన్నారు. రైతులు, మండల ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని ఎవైన సమస్యలుంటే అధికారులను కలిసి పనులు చేసుకోవాలని హేష్, కిశోర్, ఆంజనేయులు, రామకృష్ణ, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**కర్నూల్ హాస్పిటల్ జనవరి 27 ప్రభాతవార్త :** ఈరోజు సాయంకాలం కలెక్టరేట్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ముఖ్య నాయకులు డాక్టర్ నాయకంటి మద్దయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన సేవలను మాదిగ జాతి గౌరవించదగ్గ వ్యక్తి అని కొనియాడారు మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ కోసం పోరాడి అతని ఉనికిని చాటుకుని ఈరోజు పద్మశ్రీకి ఎన్నికైనందుకు వలన ఈ సంతోష సమయాన్ని కేక్ కటింగ్ ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకంటి మద్దయ్య మాదిగ శ్రీరాములు మాదిగ శ్రీరాములు మాదిగ శ్రీరాములు మాదిగ ఆకే పోగు సంపత్ కుమార్ మాదిగ కృష్ణయ్య మాదిగ ప్రకాష్ మాదిగ సుబ్బారావు సుబ్బరాయుడు మాదిగ పాల్గొన్నారు

## విద్యుత్ పని చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలి



**దేవనకొండ, జనవరి 27, ప్రభాతవార్త:** విద్యుత్ పనిచేసే సమయంలో జాగ్రత్తగా మేల్కొని ఉండాలని మండల విద్యుత్ ఏఈ రవీంద్రనాథ్‌బాబు అన్నారు. సోమవారం దేవనకొండలో ప్రైవేటు ఎలక్ట్రిషన్, ప్లంబింగ్, వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు జాతీయ ఎలక్ట్రిషన్ దినోత్సవ కార్యక్రమానికి చింతమాను రంగన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యుత్ అధికారి రవీంద్రనాథ్‌బాబు, సిఐ వంశీనాథ్, గ్రామసర్పంచ్ భర్త మాల బండ్లయ్యలు హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రిషన్ కార్మికులు పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందచేసి ఆ కుటుంబానికి తోడుగా నిలవాలని, ప్రధానమంత్రి చేతివృత్తుల పథకం కింద బ్యాంకు నందు ఎలాంటి షరతులు లేకుండ లబ్దిదారులకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మికులకు విద్యుత్ ఏఈ, సిఐ చేతుల మీదుగా ఐడి కార్డులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు అచ్చుకట్ల చాంద్‌భాషా, వైస్ ప్రెసిడెంట్ వీరేష్, జనరల్ సెక్రటరీ రహిమాన్, మధుసూదన్‌రెడ్డి, ఖాదర్ భాష, ఇనాయతుల్లా, హుసేని, చంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### :- సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు



**ఆలూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు, నాయకులు నారాయణస్వామి, షాకీర్, మైనాలు డిమాండ్ చేశారు. పట్టణంలో సిపిఎం కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామంలో నిజాయితీగా పనిచేస్తున్న కురువ ఈరన్నను అత్యంత దారుణంగా హత్య చేయడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా చిరు ఉద్యోగుల పట్ల వారి ప్రతాపం చూపడం, ఉద్యోగులను తొలగించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో వున్న వైకాపా పార్టీ కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కానీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశాలు, అంగన్‌వాడిలు, మధ్యాహ్న భోజన కార్మికులు ఇలా అనేక చిరు ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించి వారిని తొలగించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రులకు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఏమాత్రం మార్పు లేదన్నారు. చిరు ఉద్యోగులను తొలగించకుండ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఒక చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్, ఈశ్వర్‌గౌడ్, క్రిష్ణ తదితరులున్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్స్‌ను సీజ్ చేయాలి

**కర్నూలు హాస్పిటల్, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌ను సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేసినట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, నగర నాయకులు చంటి, శివాజీలు పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, బీసన్నలు మాట్లాడుతూ నగరంలో రోజుకు ఒక ప్రైవేట్ ఆసుపత్రి పుట్టుకొస్తుందని ఇవి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పడుతున్నాయని వాటిని అదుపుచేయడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారని కనీస మౌలిక సౌకర్యాలు, అత్యవసర ద్వారాలు పేషెంట్లను తీసుకెళ్లడానికి ర్యాంపు ఆక్సిజన్ పైపులైన్లు, పార్కింగ్ స్థలాలు లేకుండా అర్హత కలిగిన పూర్తిస్థాయి డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా వైద్యసేవలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడడమే కాకుండా అమాయక ప్రజల నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వ అనుమతి లేని హాస్పిటల్స్‌ను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలన్నారు.

## త్రాగనీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు

**రుద్రవరం, జనవరి 27, ప్రభాతవార్త:** వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ భారత్‌మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడి చర్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు తాగునీటి వ్యవస్థపై గ్రామాల్లో సర్వే నిర్వహించాలన్నారు. అలాగే సమర్థ మురుగునీటి పారుదల యాజమాన్య వ్యవస్థపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో తాగునీటి ఎద్దడిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సర్వే నిర్వహించాలని ఎస్‌బిఎం 2.0 యాప్‌పై పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఈఓపిఆర్డీ సుబ్బరావు, పంచాయితీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొనా న్నరు.

## మహేష్...సెభాష్...

### :-చెప్పులు కుట్టే వారింట డాక్టర్..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త:** చెప్పులు కుట్టుకుంటూ తన కుమారుడిని చదివించి ఉన్నత స్థాయిలో నిలబడిన మహేష్‌ను చూసి అందరూ సెభాష్ అంటూ ధన్యవాదాలుతెలిపారు.. మహేష్ అనే విద్యార్థి పట్టుదలతో చదివి కడప కళాశాలలో డాక్టర్ పట్టను పుచ్చుకున్నారు..కోసిగి గ్రామానికి చెందిన తిమ్మయ్య, విశ్రాంతమ్మలు అనే దళిత వర్గానికి చెందిన వ్యక్తులు చెప్పుల వృత్తిని కొనసాగిస్తు తన కూతురు, కుమారుడిని చదివించారు..గ్రామంలో రోడ్డుపై చెప్పులను కుట్టుకుంటూ జీవనం కొసాగిస్తున్న తిమ్మయ్య తన కుమారుడు మహేష్ బాబును కష్టపడి ఉన్నత చదువులు చదివించారు.. తానుచదువుకోలేక పోయిన తన కుమారుడు చదువుకోవాలని ఎంతో కషష్టపడి తన కుమారుడి పై చదువులకు పంపాడు.. కాగా అక్కడ మహేష్‌బాబుపట్టుదలతో, ప్రణాళిక బద్దంగా చదివి దంత వైద్యుడిగా పట్టాను పుచ్చుకున్నాడు..కర్నూలు జిల్లాకు మారుమూల గ్రామమైన కోసిగిలో ఎక్కువనిరక్షరాస్యత తాండవిస్తున్న తరుణంలో ఈ చెప్పులు కుట్టే తిమ్మయ్య కుమారుడు ఇలా డాక్టర్ కావడం ఎంతో అభినందనీయమని పలువురుఅంటున్నారు..నిత్యశ్రమ, చదువుకోవాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, దీంతో జీవితంలో స్థిరపడవచ్చని డాక్టర్ మహేష్ బాబుతెలిపారు. తన కుమారుడు దంతవైద్య పట్టను తీసుకున్నందుకు కుటుంబ సభ్యులు, కోసిగి ఉపాధ్యాయులు డాక్టర్ మహేష్‌బాబును అభినందించారు..

## డిఈఓను కలిసిన సర్పంచ్ సుధాకర్



**హొళగుంద, జనవరి 27, ప్రభాతవార్త :** కర్నూలు డిఈఓ కార్యాలయం నందు డిఈఓ శ్యాముల్‌పాల్‌ను ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంగళదహాల్ జడ్‌పిహెచ్ స్కూల్‌ను కొనసాగిం చాలని డిఈఓను కోరారు. అన్ని వసతులు ఉన్న స్కూల్ కాంప్లెక్స్‌ను తీసివేయడం ఏమిటని వసతులు, గదులు, టీచర్లు, ల్యాబ్, ఆటస్థలం, బస్సు, రోడ్డు సౌకర్యాలు ఉన్నాయని డిఈఓకు తెలిపారు. స్పందించిన డిఈఓ స్కూల్‌ను విజిట్ చేసి రిపోర్టు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో ఎంఈవో సమావేశం..

:-జాతీయ పండుగలను తప్పనిసరిగా జరుపుకోవాలి..
:-పాఠశాలల పనితీరుపై హెచ్చరికలు జారీ చేసిన ఎంఈవో-2..



**కోసిగి, జనవరి 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా నిబంధనలతో పనిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు తప్పనిసరిగా జాతీయ పండుగలైన స్వాతంత్ర్యదినోత్సం, రిపబ్లిక్‌డేలనుతమతమ పాఠశాలలో వేడుకలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించుకోవాలని మండల విద్యాధికారిణి-2 శోభారాణి అన్నారు..సోమవారంస్థానిక ఎంఆర్‌సీలో కోసిగి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యజమానులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా శోభారాణిమాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు పిల్లలకు జాతీయ పండుగలను గురించి వివరించడంతో పాటు వారికి జాతీయ గీతాలను నేర్పించాలనా న్నరు.ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాభివృద్ధి పనులు, విద్యార్థుల సంక్షేమ పథకాలను విద్యార్థులకు అందించే విధంగా చూడాలన్నారు. పాఠశాలకు సంబందించిన ముఖ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు విద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని, సరైన సమయంలో పరీక్షలనునిర్వహించి పిల్లలు వలస వెళ్లకుండా చూడాలన్నారు..ఇక కార్పొరేట్ పాఠశాల మౌంట్ కార్మెల్ గురించి మాట్లాడుతూ రిపబ్లిక్‌డే విషయంలో ఈ పాఠశాల గణతంత్ర వేడుకలను జరుపుకోలేక పోవడంతో పాటు కనీసం జాతీయ జెండాను పాఠశాల భవనంపై ఎగరవేయలేక పోవడంపైఎంఈవో-2 శోభారాణి ఆగ్రహం వ్యక్తం చేసారు.తప్పులు చేస్తే సహించేది లేదనా న్నరు.. ఇదే పాఠశాలలో కొంతమంది తల్లిదండ్రులు పలుఆరోపణలు చేస్తున్నారని, ఫీజులు వసూల విషయంలో ఎలాంటి వత్తళ్ల చేయరాదనా న్నరు. స్థానికంగా జరిగే గ్రామ ఉత్సవాలకు సంబందిం చిపాఠశాలకు ఐచ్చిక సెలవు తీసుకోవాలంటే ముందుగానే ఎంఈవోకు తెలపాలనా న్నరు. ముఖ్యంగా విద్యాశాఖ నిబంధనలు అతిక్రమించిన పాఠశాలపైశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, అంతేకాక పాఠశాల విధానంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఆర్‌పి అనంతరామ్, నరేంద్రకుమార్, వీరారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫాదర్ జాన్సన్ బాబు, కృష్ణమూర్తి, శ్యాంకుమార్, లక్ష్మన్న, సోమశేఖర్, రాజశేఖర్, బాలాజి, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు..

## ఎపి చరిత్రను తిరగ రాసిన లోకేస్ యువగళం



**కోవెలకుంట్ల, జనవరి 27,ప్రభాతవార్త:** అంధ్రప్రదేశ్‌లో లోకేస్ యువగల పాదయాత్ర ఎపి రాజకీయాలను తిరగ వ్రాసిందరని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారము అయన కోవెలకుంట్లలో విలేక్లతో మాట్లాడుతూ 5సంవత్సరాల వైసిపి పాలనపై సమరశంఖా రావం పూరించి రాష్ట్ర రాజకీయాలనుమలుపు తిప్పి చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు రెండు సంవత్సరాలు నిండాయని చెప్పారు. నాటి వైసిపి గుండాలు మా యువనాయకుడి ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా మొక్క బోని విశ్వాసముతో ముందుడు వేవాడు కాని ఏనాడు వెనుక అడుగు వేయలేదన్నారు. రాష్ట్రంలో 5కోట్ల మంది అశలు అశయాలను ప్రతిబింబిస్తూ కుపక్పం వరదరాజుల స్వామిపాదాల చెంత నుంచి 2023జనవరి 27తేదిన పాదయాత్రగా ప్రజలోకి వెళ్లిన యువ నేత నారాలోకేస్ యువగళతో రాష్ట్ర రాజకీయచిత్రమే మారిందన్నారు.రాష్ట్రంలో 11 ఉమ్మడి జిల్లాలో 97అసెంబ్లీ నియోజక వర్గాంలో 232 మండలాలు 2097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132కిలో మేర యువగళం సాగిందన్నారు. ప్రజల కన్నీళ్ల తుడుస్తూ కష్టాలు వింటు సాగిచ యువగళం యాత్రం విజయవంతము అయి రాష్ట్రంలో మళ్లి రామరాజ్యం స్థాపించిన ఘనత మా యువ నేత నారాలోకేష్‌కు దకి ్కందన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రంగప్ప, అబ్దుల్లాలు పేర్కొన్నారు. ఈసందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేస్తు ఫిబ్రవరి 15న ఆదోనిలో 48వ జిల్లా మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యారంగంపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని దీనికి ఉదాహరణ కర్నూలు జిల్లా అక్షరాస్యతలో వెకకబడుటకు ఒక ఉదాహరణ అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా జిల్లాలో ఉన్న విద్యార్థుల పరిస్థితి మారడం లేదన్నారు. హాస్టళ్ళల్లో మౌలిక వసతులు కల్పించి ధరలకనుగుణంగా మెస్ చార్జీలు రూ.3 వేలకు పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సాయి, ఉదయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిస్థలాలు తక్షణమే పేదలకు ఇవ్వాలి

-సిపిఐ ధర్నా



**కర్నూలు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర క్యాబినెట్‌లో అమోదించిన విధంగా పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు దిన్నెదేవరపాడు గ్రామ సచివాలయం పరిధిలోని వెంగన్నబావి (అంబేద్కర్ నగర్)వాసులకు ఇళ్లస ్థలాలు ఇవ్వాలని సచివాలయం ముందు ధర్నా చేశారు.ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇంటిస్థలాలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకోవడం జరిగిందన్నారు. క్యాబినెట్ తీర్మాణం తక్షణమే అమలు చేయాలని అర్హులైన వారందరికి షరతులు లేకుండా ఇంటిస్థలాలు మంజూరు చేయాలని గృహనిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థికసాయం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య నగర కార్యదర్శి భారతి మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు, నాగరాజు, బీసన్న, నగర నాయకులు మాణిక్యం, రాముడు, లక్ష్మమ్మ, మునెమ్మ, రబియా, రాణి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్వోకు కమిషనర్ అభినందనలు



**కర్నూలు మున్సిపల్, జనవరి 27, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గంలో బూత్‌స్థాయిలో అత్యుత్తమ సేవలు అందించి ఓటర్ల దినోత్సవం నాడు విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న 133వ పోలింగ్ కేంద్ర బిఎల్వో వినుకొండ ఈరమ్మను కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అభినందించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి తాను అందుకున్న ప్రశంసపత్రం, రూ.5 వేల నగదు, జ్ఞాపిక చూపించారు. సేవలను అభినందించిన కమిషనర్ ప్రతిభకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, క్లర్క్ జిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం




**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు కూటమి ప్రభుత్వం తొత్తుగా మారిందని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు హరీష్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బి మహేంద్రబాబు అన్నారు. సోమవారం నగరంలోని గౌరి గోపాల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య కళాశాలలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులకు గురిచేస్తు, ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తు విద్యార్థుల మరణాలకు కారణమైన కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని గది ముందు గంటల తరబడి నిలబెట్టడంతో మనస్తాపానికి గురైన విద్యార్థి మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వాటికి తొత్తుగా మారి ఫీజుల దోపిడికి కారణమవుతుందన్నారు. కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ అంతర్జాల సదస్సులో ప్రతిభ చాటిన క్లస్టర్ విద్యార్థులు



**కర్నూలు విద్య, జనవరి 27, ప్రభాతవార్త:** కె ఆర్ ప్రభుత్వ కళాశాల అద్దంకి నిర్వహించిన గణితాంమృతం జాతీయ అంతర్జాల సదస్సులో క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి కళాశాల విద్యార్థులు డి నిఖీల్ సెకండ్ బికాం, ఈ లక్ష్మీనరసింహ సెకండ్ బిఏ సంయుక్తంగా సమర్పించిన అప్లికేషన్స్ అఫ్ బయో స్టాటస్టిక్స్ అనే పరిశోధన పత్రంలో ప్రథమ స్థానంలో ఎంపికై ఉత్తమ పరిశోధన పత్రంగా రూ.2000లు నగదు బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈసందర ్భంగా క్లస్టర్ యూనివర్శిటి ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయిగోపాల్, రిజిష్టర్ డా.కట్టా వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి ఆర్ ప్రసాద్‌రెడ్డి, డా.అక్తర్ బాను విజేతలను అభినందించారు. పరిశోధన వైజ్ఞానిక అవిస్కరణలో క్లస్టర్ యూనివర్శిటి విద్యార్థులు ముందుండాలని వీసీ సూచించారు.

## కందులు అమ్మే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

:- వ్యవసాయ అధికారి జయలక్ష్మి



**చిప్పగిరి, జనవరి 27,ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు కందులను అమ్మే రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి జయలక్ష్మి రైతులకు తెలిపారు. సోమవారం రామదుర్గం గ్రామంలో మార్క్‌ఫెడ్ ద్వారా కందులు కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంది పంట వేసుకున్న ప్రతి రైతు కూడా ఈకెవైసి చేయించుకున్న వారై ఉండాలన్నారు. అలాంటి రైతులు మాత్రమే రైతు సేవా కేంద్రాలలో కంది పంట అమ్ముకొనుటకు రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆధార్,పొలం పాస్‌పుస్తకం,బ్యాంక్ పాస్‌పుస్తకం,జిరాక్స్ కాపీలను తీసుకురావాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7550లు నిర్ణయించిందన్నారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గుమ్మనూరు పంచాయతీ కార్యదర్శిగా నరసింహ

**చిప్పగిరి, జనవరి 27,ప్రభాతవార్త:** మండలంలో గుమ్మనూరు పంచాయతీ కార్యదర్శిగా నరసింహులును నియమించినట్లు ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. సోమవారం ప్రభాతవార్తతో ఎంపిడిఓ మాట్లాడుతూ ఇటీవల గుమ్మనూరు గుమ్మనూరు పంచాయతీ కార్యదర్శిగా సురేంద్రనాథ్ విధులు నిర్వహించే వారని కానీ కొన్ని కారణాల వల్ల సురేంద్రనాథ్‌ను నంచర్ల రెగ్యులర్ కార్యదర్శిగాను, చిప్పగిరి ఇంచార్జ కార్యదర్శిగాను,నరసింహులును గుమ్మనూరుకు నియమించినట్లు తెలిపారు. కార్యదర్శులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణమాదిగకు దక్కడం అబినందనీయం



**శ్రీశైలంప్రాజెకు ్ట, జనవరి27,ప్రభాతవార్త:** అంబేద్కర్‌వాదం సూర్తిదాత, మాదిగల ముద్దుబిడ్డ,ఎస్సి వర్గికరణ పోరాట యేదుడు,బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి,అలుపెరుగని పోరాట పటిమ కలిగిన నేత మాదిగ దండోర వ్యవస్థాపక ఆధ్యక్షులు మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అరుదైన గౌరవం దక్కడం మాదిగజాతి యావత్తు గర్వించద్గ విషయం అని శ్రీశైలం మండలం మాదిగ దండోరా నాయకులు యం. శ్రీనివాసరావు,వి. లక్ష్మయ్య,యం.దేవిడ్, డి.అచకచయ్య,ఎన్.సురేష్,వై.అశీర్వాదం, వై. నాగరాజు,బి.ప్రేమ్‌కుమార్,డి.సురేస్, బి.దానియేలు,పి.ప్రసాద్‌లు హర్షం వెల్లబుచ్చారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన కులాల అత్మగౌరవాన్ని పెంచే విధంగా పద్మశ్రీ అరుదైన గౌరవంకు మందకృష్ణమాదిగను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వంకు,దేశ ప్రధానా మంత్రి నరేంద్రమోదికి ఎంఆర్‌పిఎస్ తరుపున ప్రత్యేక దన్యవాదములు తెలపడం జరుగుతుందని అన్నారు.ఎబిసిడి వర్గికరణ కోసం గత 30సంవత్సరాల పాటరాజీలేని పోరాటం చేసిన నేతను గుర్తించడం ఎంతో సంతోషకరం అని చేప్పారు.కులాలకు అతీతంగా ఎన్నో ఉధ్యమాలను చేసి బలహీన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు.ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన ఎంఆర్‌పిఎస్ ఉధ్యమం దేశ వ్యాప్తంగా దండోరా ప్రాముఖ్యతను చాటిచెప్పిందన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కన్నకళల ఎబిసిడి వర్గికరణ అమలు త్వరలోనే కాబోతుందని పేర్కన్నారు.మాదిగల ఉధ్యమం అంటే ఆత్మగౌరవం కలిగిన ఉధ్యమం అని మందకృష్ణమాదిగ నిరుపించారని వ్యాక్యనించారు. మాదిగజాతి యావత్తు ఎబిసిడి వర్గికరణ ఫలాలను అనుభవించే రోజు చేరువలోనే ఉందని తెలిపారు.

## మైనర్,ర్యాష్ డ్రైవింగ్,రోడ్డు ప్రమాదాలపై చర్యలు తీసుకోండి



**ఆదోని, జనవరి 27,ప్రభాతవార్త:** పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు,న్యాయవాది జీవన్‌సింగ్ అన్నారు. సోమవారం ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఎస్పీ హేమలతలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జీవన్‌సింగ్ మాట్లాడుతూ పట్టణంలో మైనర్,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్‌అండ్‌డ్రైవ్, సౌండ్ పొల్యూషన్ డ్రైవింగ్‌లతో నిత్య ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రెవెన్యూ,పోలీసు ఉన్నతాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలన్నారు. మైనర్ కారు డ్రైవింగ్ వల్ల గత నాలుగు నెలల క్రితం బైపాస్ రోడ్డులో ఒకరు,గత మూడు నెలల క్రితం పట్టణంలో టూవీలర్ ర్యాష్ డ్రైవింగ్ వల్ల మరొకరు ప్రమాదాల బారిన పడి చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు మోటర్ సైకిల్ నడపకుండ బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే కొంతమంది యువత తమ వాహనాల సైలెన్సర్లను తీసి చిత్రవిచిత్రమైన శబ్దాలతో కాలనీల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పోలీస్ అధికారులు అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అనంతరం పట్టణంలో జరుగుతున్న ప్రమాదాల పట్ల సబ్ కలెక్టర్,డిఎస్పీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరగా అధికారులు స్పందించిన తీరు అభినందనీయమని,ప్రమాదాలు అరికట్టడంలో రోటరీ క్లబ్ సభ్యులందరు భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు సనత్ అయ్య,సునీల్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి, రాం ప్రసాద్, భరత్‌షా, ప్రశాంత్‌గాంధీ, సోమశేఖర్‌రెడ్డి, రాచోటి సుబ్బయ్య,విట్టా రాజేష్,సాబీర్‌భాష,వికాస్ జైన్,నితీష్‌గాంధీ,శేషయ్యలు పాల్గొన్నారు.

## రబీలో శనగ పంట సరాసరి5.3క్వింటాలు



**కోవెలకుంట్ల, జనవరి 27,ప్రభాతవార్త:** రబీలో రైతులు సాగు చేసిన శనగ పంట పంట కోత ప్రయోగము చేయడా దిగుబడి 5.3క్వింటాళ్లుగా నమోదు అయిందని జిల్లా వ్యవసాయ అదికారి మురళీకృష్ణ చెప్పారు. సోమవారము కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు గ్రామంలో ఈసందర్భముగా జిల్లాలోని రైతులందరు రబీలో వారు వేసిన పంటలన్నీ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నింటికి నమోదుపైనే అదారపడి ఉండునని తెలియ చేశారు. కవంది సాగు చేసిన రైతు సేవ కేంద్రంను సందర్శించిమద్దత్తు ధరతో కందులు అమ్మటుకు రిజిష్టరు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం మద్దత్తు ధరతో 7550 కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సుదాకరు ,ఎఓ నిరంజన్ రైతులు పాల్గొన్నారు.

## 30న శ్రీ చింతలాముని,నల్లారెడ్డి స్వాముల 35వ ఆరాధన మహోత్సవాలు



**ఆస్పరి, జనవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో ఈ నెల 29,30వ తేదీలలో శ్రీశ్రీశ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల వారి 35వ ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పార్వతి,సర్పంచ్ శంకరమ్మ, గ్రామపెద్దలు తెలిపారు. 29న బుధవారం మాఘ శుద్ద అమావాస్య ఉదయం 8.30గంటల నుండి గణపతి పూజ,పుణ్యాహవచనం, కంకణాధారణ, రుత్వివకరణం, పంచవ్యప్రాశనము, కలశస్థాపన, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు జరుగునని తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు మహామంగళారతి, తీర్థప్రసాదాలు, సాయంత్రం 6గంటలకు గణపతి హోమం, సుదర్శన హోమం,ప్రదోష పూజ,రాత్రి 8గంటలకు మహామంగళారతి,రాత్రి 10గంటలకు గీతోపన్యాసము తదితర పూజలు నిర్వహిస్తారన్నారు. 10న గురువారం మాఘ శుద్ద పాడ్యమి 8గంటలకు ప్రాత:కాలపూజ, పంచామృ తాభిషేకం,10గంటలకు రుద్రహోమం, నవగ్రహ వాస్తు హోమములు, 12గంటలకు అష్టదికల్పక, కూష్మాండబలి ప్రధానము, పూర్ణాహుతి,కలశ ఉద్వసన, మహామంగళారతి, తీర్థప్రసాదము అందిస్తారన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. రాత్రికి భజన పోటీల కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

## ఉత్తమ ఏపిఎంగా నాగార్జునకు అవార్డు



**చిప్పగిరి, జనవరి 27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చిప్పగిరి వెలుగు ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్న నాగార్జునకు ఉత్తమ ఏపిఎంగా పురస్కార అవార్డు లభించింది. సోమవారం ఏపిఎం నాగార్జున విలేకర్లతో మాట్లాడుతూ ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఏపిఎంలలో చిప్పగిరికి మాత్రమే ఉత్తమ పురస్కార అవార్డు రావడం సంతోషకరమన్నారు. దీంతో తనకు మరింత బాధ్యత పెరిగి అధికారుల ఆదేశాల మేరకు అంకితభావంతో తమ విధులను నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## వెల్దుర్తిలో మద్దతు ధరపై కందుల కొనుగోలు ప్రారంభం



**వెల్దుర్తి, జనవరి27,ప్రభాతవార్త:** వెల్దుర్తి రైతుసేవా కేంద్రంలో సోమవారం మద్దతు ధరపై కందుల కొనుగోలును మార్క్‌ఫెడ్ దా ్వర కందుల కొనుగోలు చేస్తున్నట్లు పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, ఏఓ అక్బర్‌బాష అన్నారు. స్థానిక రైతుసేవాకేంద్రంలో మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష అధ్యక్షతన పత్తికొండ ఏడిఏ మోహన్‌వి జయ్‌కుమార్, కర్నూలు మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తేజవరప్రసాద్‌ల ఆధ ్వర్యంలో కందుల కొనుగోలును మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్, తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులు కష్టపడకుండా వారి గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకొని కందులను మద్దతు ధరకు కొనుగోలు చేయవచ్చన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రైతులకు మరిన్ని సంక్షేమపథకాలు త్వరలోనే అమలు అవుతాయన్నారు.అనంతరం మార్క్‌ఫెడ్,వ్యవసాయాధికారులు మాట్లాడుతూ కందులను కొనుగోలు చేసే రైతులు మండలంలోని ఆయా గ్రామాల్లో రైతుసేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.15 రోజుల్లో రైతులకు డబ్బు చేరుతుందన్నారు.కందుల క్వింటాం కనీస మద్దతు ధర రూ.7,550 అన్నారు.ఎకరానికి 5 క్వింటాళ్ల వరకు ఒక రోజుకు 40 క్వింటాళ్ల చొప్పున100 క్వింటాళ్ల వరకు ఒక్కొక్క రైతు నుండి కొనుగోలు చేయబడునన్నారు.ఖరీఫ్2024లో కంది సాగుచేసి పంట నమోదు చేసుకున్న రైతులకే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన విజయ్‌కుమార్, కర్నూలు మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తేజవరప్రసాద్,మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, మాజీ ఎంపిపి,తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్.,రైతు సేవా కేంద్రం సిబ్బంది నవాజ్,ప్రమీలారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ పోరాటయోదుడుకి పద్మశ్రీ అవార్డు

**రాబిన్‌సన్ రాజు ఆత్మకూరు, జనవరి27,ప్రభాతవార్త:** ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిన్న పిల్లల గుండె జబ్బుల కోసం పెద్దఎత్తున్న పోరాటం చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకానికి అమలు చేసిన చరిత్ర పోరాట యోదుడు మంద కృష్ణమాదిగకు పద్మాశ్రీ ఆవార్డు రావడం హర్షించదగ విషయమని ఎమార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ రాజు, నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బుజ్జిలు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి సామాజిక వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మందకృష్ణమాదిగకు పద్మాశ్రీ ఆవార్డు రావడం గౌరవించదగ విషయమన్నారు. వృద్దులు, వితంతులు, వికలాంగుల పెన్షన్ పెంపు కొరకు పెద్దఎత్తున్న పోరాటం చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన నేతగా గుర్తింపు రావడం జరిగిందన్నారు. ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు పునరుద్దరణ కోసం కేంద్రంతో పోరాటం చేసిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియడారు. దేశ వ్యాప్తంగా మాదిగల హక్కుల కోసం ఎస్సీ రిజర్వేషన్ సాధన కోసం జీవితాని అంకితం చేసి నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పద్మాశ్రీ ఆవార్డు ఇవ్వడం పట్ల శ్రీశైలం నియోజకవర్గంలోని ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరపున మంద కృష్ణమాదిగకు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు వనమాల పుల్లయ్య, నాగయ్య, బాలరాజు, వెంకటరమణ, ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు

- కందులకు గిట్టుబాటు ధర రూ.7550
- కంది రైతులు సద్వినియోగం చేసుకోవాలి ; ఏఓ శివశంకర్



**హొలహర్వి, జనవరి27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొలహర్విలో సోమవారం వ్యవసాయ అధికారులు కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఓ శివశంకర్ మాట్లాడుతూ కంది సాగు చేసిన రైతులు బయట మార్కెట్‌లో అమ్ముకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాల్లో కందులు విక్రయించాలని ఆయన రైతులను కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంది పంటకు ప్రభుత్వం మద్దతు ధర రూ.7550 ఉందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంద్రజ, గురుస్వామి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక అంగళ్ల నిర్వహణ కోసం వేలం పాటలు

- వేలం పాటల ద్వారా రూ.3.61 లక్షలు ఆదాయం
- గతేడాదితో పోలిస్తే రూ.1.28 లక్షలు పెరిగిన ఆదాయం



**గడివేముల, జనవరి27, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే తాత్కాలిక అంగళ్ల వేలంలో సోమవారంనాడు పర్యవేక్షణ అధికారి వేణు నాదరెడ్డి పర్యవేక్షణలో ఈవో వి.ఎల్.రామానుజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంలో ఐస్ మరియు కూల్ డ్రింక్స్ అంగడి నిర్వహణకు రూ.31 వేలు, చెరుకుల అంగడి నిర్వహణకు రూ.28,500, కలంగిరి అంగడి నిర్వహణకు రూ.15,500, సప్లయిర్స్ అంగడి కోసం రూ. 2,85,000, హెచ్చు పాటలూ నిలిచినవి మొత్తం కలిపి రూ.3,61,000 ఆదాయం వచ్చిందన్నారు. ఈ పాటలు గత సంవత్సరంలో ఐస్ అండ్ కూల్ డ్రింక్స్ రూ.30 వేలు, చెరుకుల అంగడికి రూ.28 వేలు, కలంగిరి అంగడికి రూ.15 వేలు, సప్లయర్ సామాన్లు అంగడికి రూ.1,60,000 మొత్తం కలిపి రూ.2,33,000 వచ్చిందన్నారు. ప్రస్తుతం గతేడాదితో పోలిస్తే రూ.1,28,000 అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. ఈ వేలంలో కార్యనిర్వహణాధికారి వీఎల్‌ఎన్ రామానుజన్ పర్యవేక్షణాధికారిగా నంద్యాల గ్రూపు దేవాలయాల ఈఓ జి.వేణునాథరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది రమణ, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## లక్షడప్పుల,వెయ్యి గొంతుల కార్యక్రమానికి తరలిరండి..!

:- మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు ముత్యాల గాదిలింగ



**ఆలూరు, జనవరి 27,ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ ఆద్వర్యంలో వచ్చే నెల 7వ తేదీన సామాజిక న్యాయం కోసం హైదరాబాద్‌లో తలపెట్టిన లక్షడప్పులు,వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతిఒక్కరు తరలి రావాలని మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పి) జిల్లా నాయకులు ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. ఆలూరు పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. అనంతరం మందాకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,మురళీ,గంగాధర్, మల్లయ్య,మహేష్,కిషోర్, ఆంజనేయులు, రామకృష్ణ, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.